# ఆర్థిక అనర్థం

అమలాపురపు – వెంకట్రావు

నేను బ్యాంకు వెళ్తూవుంటే నా మట్టుకు నేనే గడబిడపడతాను. అక్కడి గుమాస్తాలే నన్ను కలవరపెడతారు. అక్కడి ద్వారాలే నన్ను గిలిగింతలు చేస్తాయి. అక్కడి డబ్బు గలగలలే నన్ను కలవరపెడతవి. ఇదంతా ఎందుకు! సమస్తమూ నన్ను గలగలపెడతవి.

ఆ బ్యాంకు సింహద్వారము దాటగనే అక్కడ వ్యవహారానికి మొదలుపెట్టిన మరుక్షణంనుంచి నేనొక బాధ్యత తెలియని బుద్ధిహీనుణ్ణౌతాను ఈ విషయం నీకు ముందుగానే తెలియకపోలేదు. పెరుగు తరుగులేక గొర్రెతోకలాంటి నా జీతం ఒక్కసారిగా రూ 150లకు పెంచబడింది. దాంతో ఆ సొమ్ము దాచటానికి బ్యాంకే సరియైనదని నేను స్థిరనిశ్చయం చేసుకున్నాను.

దాంతో నా కళ్లు నా అనుజ్ఞ లేకుండానే అప్రయత్నంగానే, బ్యాంకుకి ఈడ్చుకుపోయేయి. కొద్దిగా జంకుగా గుమాస్తాలకేసి ఒక్కసారి చూచేను. క్రొత్తగా బ్యాంకులో సొమ్ము వేసే ప్రతివాడూ, అక్కడి మేనేజరుని కలుసుకొని, ముందుగా మాట్లాడాలని నాకూ తెలుసు.

"ఎకౌంటెంట్ అని వ్రాసివున్న కిటికీ దగ్గరకు వెళ్ళేను. వాడు పొడుగ్గా రాతి భీమన్నలాగ నాకు కనిపించేడు. పైకిమాత్రం నివురుగప్పిన నిప్పులాగ, చాలా మర్యాదస్తుడుగానే నాకు తోచేడు. వాడ్ని పరికించడంతోనే నేను కొద్దిగ ఖంగారుపడక పోలేదు – నా కంఠం (బి-ఎన్-ఆర్- గొట్టంలాంటిదే లెండి!) అయినా కొద్దిగ బొంగురుపోయింది.

"మేనేజరుతో మాట్లాడడానికి వీలుంటుందా?" అన్నా దాంతోపాటు "ఒంటరిగా అన్న ముక్కకూడా జతచేసి, చిన్నో సన్నాయి నొక్కు నొక్కేను. "ఒంటరిగా" అన్న ముక్క ఎందుకు వాడేనో నాకే అగమ్యగోచరం అనిపించాలగిం

"ఓ! దానికేం! "అనిచెప్పి, వాడు మేనేజరును తీసుకుని వచ్చేడు.

మేనేజరు చాలా గంభీరమైన మనిషి. శాంత స్వభావుడు. నూటయేభై రూపాయల డబ్బుల పొట్లాన్ని అతి జాగ్రత్తగ జేబులోంచి పాముల వాడు పాము పెట్టెలోంచి పామునుతీసినట్లు తీసి చేత్తో పట్టుకున్నాను.

"మీరేనా మేనేజరుగారు? అన్నా.

"అవును"

"మీతో ఒంటరిగా మాట్లాడానికి అవకాశమిప్పిస్తారా?" అన్నా అప్రయత్నంగా. "ఒంటరిగా" అన్న పదాన్ని ఉపయోగించటం నా కిష్టం లేదు గాని, అదేంటో ఆమాట లేకపోవడం చాలా వెర్రిగా నాకు కనిపించింది.

మేనేజరు నావైపుకొద్దిగ కలవరంగ చూసేడు అమన్కి నేనేదో మహాచిదంబర రహస్యం విప్పేస్తానని ఆయన అనుకొని ఉండవచ్చును

"ఇలా లోపలికి రండి" అని ఆయన ఒక ప్రత్యేకగదిలోకి దారితీసేడు. లోపల తాళం వేసేరు.

"మనకిక్కడ ఎట్టిఆటంకమూ, అభ్యంతరమూ ఉండదు అలా కూర్చోండి" అన్నాడాయన.

మేమిద్దరము ఆసీనుల మయ్యేం. ఒకరికేసి ఒకరం తేరిపార చూసుకున్నాము. నాకు మాట్లాడాన్కి గొంతుక పిడచకట్టుకు పోయింది; అదేం ఖర్మమోకాని నోరు పక్షవాతంలోలాగ పడిపోయింది.

"మీరు డిటెక్టివ్ కేశవరావుగారి దగ్గరనించా" నావింత వాలకాన్నిబట్టి ఆయన నేనొక రహస్య పరిశోధకుణ్ణి అని అనుకున్నాడు. అతడు నా గురించి యేమనుకుంటున్నాడో నాకుతెలుసు.

"ఊహూ! కేశవరావు దగ్గరనుండి కాదూ" అని అనగలిగే. ఆమాటల్లో నేను వేరొకసంస్థనుంచి వచ్చేనన్న ధ్వని, ధోరణి లేకపోలేదు.

"నిజాన్కి, నేనేమీ పరిశోధకుణ్ణి గాను పాడు బండనుకాను! కొంతలెఖ్ఖ మీబ్యాంకులో నిలవ చేద్దామని వచ్చేను"

మేనేజరు కొద్దిగా తేరుకున్నట్టని పించింది- కాని అదృశ్యంకాని అతృతవానిముఖంలో తాండవిస్తూనేఉంది. నేను ఏజమిందారు బిడ్డనో- లేక మైసూరు మహారాజా మనుమణ్ణో అనుకుని ఉంటాడో_

"చాలా పెద్దమొత్తం అనుకుంటా."

"అబ్బో చాలా పెద్దమొత్తం. ప్రస్తుతానికి 150రూ. నిలువచేయ దలచాను_ ఇటుపైని, నెల నెలా, 100 రూపాయిలు వేస్తూ ఉంటాను" అని మెల్లగా గొణిగేను

మరేమి అనుకున్నాడో, ఏమోకాని చర్రున మేనేజరు లేచి- వెంటనే తలుపులు బిగాలున తెరచి గుమస్తానుపిలిచి. "ఇదుగో! యమయ్యా! ఈయన మనబ్యాంకులో కొంతసొమ్ము నిలవ వేస్తాడు- ప్రస్తుతం 150రూపాయలు వేస్తారు" అని హేళనగా గట్టిగాఅని నావైపు పల్లెటూరి బిచ్చాలవైపులా ఎగాదిగా, ఒడ్డూ పొడుగూ చూస్తూ అక్కడ నిల్చున్నాడు-

నేనూలేచి నిల్చున్నాను

ఇంతలో మేమున్న గది ప్రక్కన ఒక పెద్ద ఇనుపద్వారం తెరువబడింది,

"గుడ్‌మార్నింగ్' అని ఆపెట్టెలో నుంచి గుపెట్టా

"పైకిలారాండి అని మేనేజరు నన్ను మెల్లిగా మందలించి మరొక మార్గానికి మార్చేడు నేను మరలేను-

గుమస్తా కిటికీ దగ్గరకువెళ్ళి డాబ్బు వాడి మొహాన్ని తీసి కొట్టినట్టు అందించేను-

నా మొహం సున్నంలాగ తెలగా పాలిపోయింది- "హు! ఇదిగో డబ్బుతీసుకొని డిపోజిట్ చెయ్"అన్నా. అప్పటి నాధోరణి వాలకన్ని బట్టి చూస్తే ఇటువంటిఆవేశం ఉద్రేకంతోగూడిన ఈఉత్తర క్షణాల్లోనే ఇటువంటి మహోత్తర కార్యాలు మంతనం జరపడం మహా మంచిదని మనసులోనే నెను వేసా_

అతగాడు డబ్బు అందుకొని వేరొకడి కందించేడు_ ఒక చిన్నకాగితం మీద సొమ్ము వ్రాయమన్నాడు వేరొక పుస్తకంలో సంతకం పెట్టించుకున్నాడు- అంతవరకు నేను ఏం చేస్తున్నానో నాకే తెలియదు బ్యాంకు అంతే నాకళ్ళముందర గిరగిరా తిరుగుతున్నట్లనిపించింది.

"డిపోజిట్ అయిందా?' అన్నా-

'ఊ!'

"అయితే నేనొక చెక్‌వ్రాయాలి" అన్నా సన్నగా కంపించే కంఠంతో సాదాగా నిత్యఖర్చుకోసరం. ఓ ఏభై తీద్దాం' అని-

ఒకడు ఓ చిన్న కిటికీద్వారా చెక్‌బుక్ అందించేడు_ మరోడు ఎలాగవ్రాయాలో ఉపదేశించాడు. ఆబ్యాంకు గుమాస్తాలంతా నేనేదోలెక్కాచారు కవి ఒకకోటికి పడగలెత్తిన కోటీశ్వరుణ్ణి అన్న అభిప్రాయంతో ఉన్నట్లు నాకు తోచింది- ఆచెక్కు మీద రెండు పక్తులు అల్లిబిల్లిగా గిలికి గుమస్తాముందర గిరవాటు వేసేను-

వాడదిచూసి "ఇదేమిటి? ..!మళ్లా డబ్బంతా తీసుకుంటున్నారా?' అని వాడు అత్యంత ఆశ్చర్యం అంతా వాణ్ణిముంచి చంపేసినట్లు వాడిబొడ్డుక్రింద మూటంతా ఒక్కపట్టున ఊడి క్రిందపడుతుందా అన్నట్టు ఆశ్చర్యార్థకం పోజు పెట్టేడు- అప్పుడు గ్రహించేను మన అడుసులో ఆడుగును పప్పులో పాదాన్ని! ఏభై కిబదులు 150 వ్రాసేనవి అయిందేదో అయిపోయింది- గతంనాస్తి దాన్ని విశమరచి, అరమరగ చెప్పట అశక్యమని ఒక్కసారి గుమాస్తాలంతమంది వ్రాతలు కట్టిబెట్టి, నాదిక్కు వింతమృగంలాగ చూసేరు- దాంతో నాకుమరి చెప్పొద్దూ! యురుసిన పుండుపై నుప్పు పెట్టి నట్లయింది- అగ్నిమీద ఆజ్యంలాగ దాంతో 'అహా! అంతా!' అన్నా-

"బ్యాంకునుండి మీడబ్బంతా తీసివేస్తారన్న మాట?"

"నిరభ్యంతరంగా! దమ్మిడీలతో సహా,"

"మరి మీరింక నిలవచెయ్యనే చెయ్యరా?"

"ఎప్పుడూ! ఎన్నడూ!! ఎక్కడా!!!"

నేను చెక్ వ్రాస్తున్నప్పుడు, నాకేదో చిన్న అమర్యాదా జరిగిందని, అందువల్ల నేను మనసు మార్చుకొని మరల్చు కొన్నానని వాళ్ళను కుంటారని నాకుతెలుసు, నా మెదడులో ఎన్నో రైళ్లో విమానాలు పరుగెత్తు తున్నప్పటికిని, భూకంపాలు దద్దరిల్ల చేస్తున్నప్పటికిని అగ్ని పర్వతాలు బ్రద్దలగు తున్నప్పటికి, మహాసముద్రాలు ఘోరగర్జన చేసి. ఘోషిస్తున్నప్పటికి, పైకి నిశ్చలంగా స్థితప్రజ్ఞుడిలాగ, కనిపించ దలచేను.

పైకం చెల్లించడానికి, గుమాస్తా సిద్ధమయ్యేడు

"ఎలాగు వస్తుంది? " అన్నాడు-

"ఏమి టేమిటి? "

"మీకు ఏవిధంగా రావలసి వుంది?"